APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 62 ఆదివారం 22 2026 పేజీలు 8 వెల- 5 రూ



కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

దామోదర్ రావు

3లో



కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

-గవర్నర్‌కు వైయస్సార్సీపీ వినతి



2లో

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలు, దౌర్జన్యాలపై గవర్నర్‌కు వైఎస్సార్సీపీ ఫిర్యాదు
- హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు
- పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఆధారాలతో గవర్నర్‌కు వినతిపత్రం
- రాష్ట్రపతికి, పార్లమెంట్‌కు ప్రభుత్వ రద్దు సిఫారసు చేయాలని విజ్ఞప్తి
- తాడిపత్రి, కడప, పుంగనూరులో దాడులు.. పెట్రోల్ బాంబులతో దౌర్జన్యాలు
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు అడుగడుగునా అక్రమాలే
- ఎన్నికలను రద్దు చేసి మళ్లీ న్యాయబద్ధంగా నిర్వహించాలి
- డీజీపీ విధులు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్వహిస్తున్నారంటూ బొత్స విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కూటమి ప్రభుత్వం
- 92 శాతం స్ట్రైక్ రేట్‌పై బొత్స వ్యంగ్యాస్త్రాలు
- గవర్నర్ సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం

తెలంగాణ నీళ్లను కాపాడే సోయి లేదా?

కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యం

నాగార్జునసాగర్‌లో ఏపీ చేపట్టిన పనులను వెంటనే నిలిపివేయాలి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాసిన లేఖలు, డీఓ నంబర్లు బయటపెట్టాలి

ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగ లెక్కలు వెల్లడించాలి

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి డిమాండ్

నల్గొండ,నీలగిరి వార్త :తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ జలహక్కుల విషయంలో ప్రభుత్వం నేరపూరిత నిర్లక్ష్యానికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్‌లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సాగర్‌లో ఏపీ చేపట్టిన పనులను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చేసిందో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖలు రాశామని చెబుతున్నారని, ఆ లేఖలు ఏ తేదీల్లో రాశారు, వాటి డీఓ నంబర్లు ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. లేఖలను బహిర్గతం చేసి ప్రభుత్వం



తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కేవలం మాటలతో కాకుండా స్పష్టమైన ఆధారాలతో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.కొత్త ప్రాజెక్టులు, పథకాల విషయంలో పొరుగు రాష్ట్రానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు సమాచారం ఇచ్చారా లేదా అన్నది స్పష్టం చేయాలని కోరారు. చెన్నై తాగునీటి అవసరాల పేరుతో శ్రీశైలం నుంచి మొదలైన నీటి తరలింపు క్రమంగా భారీ స్థాయికి చేరిందని ఆరోపించారు. అదే తరహాలో నాగార్జునసాగర్‌లోనూ పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.తెలంగాణ 128 టీఎంసీల నీటిని వినియోగించుకుందని చెబుతున్న ప్రభుత్వం, ఏ ప్రాజెక్టు నుంచి

రేవంత్ రెడ్డి తీరుతోనే ఏపీ జలదోపిడీకి పాల్పడుతోంది

చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ నీళ్లను అప్పగించారు

వారం రోజుల్లో ఏపీ అక్రమ ప్రాజెక్టును ఆపాలి.. లేదంటే

వేలాది మందితో నాగార్జున సాగర్ డ్యామ్‌ను ముట్టడిస్తాం

తెలంగాణ రక్షణ సేన చీఫ్



హైదరాబాద్, నీలగిరి వార్త

: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ జలవనరులపై అక్రమంగా కన్నేసిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చంద్రబాబును ప్రజాభవన్‌కు

నారా దుశ్శాసనుడి చేతిలో ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం



2లో

- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిగ్గింగ్‌తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో అక్రమాలు
- నామినేషన్లు వేయనీయకుండా అడ్డంకులు.. వేసిన నామినేషన్లు సైతం

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలి
- గుర్తింపు కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన భేటీ
- మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో సమావేశం

2లో





2లో

మహిళల భద్రతకు రూ.30 లక్షల విరాళం అందించిన శ్రీ కార్తికేయ ఫార్మా

- శ్రీ కార్తికేయ ఫార్మా ఉదార సహకారం
- హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ మహిళా ఫోరమ్‌కు విరాళం
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ ఆధ్వర్యంలో భద్రతా కార్యక్రమాలు
- ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యంతో నగర భద్రతకు ప్రోత్సాహం



పులి కదలికలపై నిరంతర నిఘా

- ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు చేపట్టాలి
- అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేక రెస్క్యూ బృందాలను రప్పించండి
- పులిని సురక్షితంగా పట్టుకునేలా చర్యలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2లో

- ఆంధ్రప్రదేశ్‌లో నీలిట్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం
- ప్రపంచంలోనే క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రంగాలకు ప్రత్యేక తొలి విశ్వవిద్యాలయ క్యాంపస్
- గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తాత్కాలిక క్యాంపస్ ప్రారంభం
- కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నీలిట్ విద్యా సంస్థ ఏర్పాటు
- క్యాంపస్‌ను ప్రారంభించిన కేంద్ర ఐటీ శాఖ ఆర్థిక సలహాదారు డాక్టర్ ఎ. ప్రతిభ
- కార్యక్రమంలో పాల్గొన్న నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి

ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

-సంక్షేమం, అభివృద్ధికి ప్రజల ఆమోదం

-వైసీపీ డ్రామాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదు

-సామాన్య కార్యకర్తలు, విద్యావంతులకే జెడ్పీ పీఠాలు

-సీఎం చంద్రబాబు



అమరావతి, నీలగిరి వార్త జడ్పీ మండల ప్రజా పరిషత్ ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలిచారన్న సీఎం చంద్రబాబుజిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్ సాధించినట్లు వెల్లడి సామాన్య కార్యకర్తలు, మహిళలకు పదవుల్లో అధిక ప్రాధాన్యం వైసీపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారన్నముఖ్యమంత్రిప్రజాప్ర తినిధుల పనితీరు ఆధారంగా తగిన చర్యలు ఉంటాయని స్పష్టీకరణ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ పన్నిన కుట్రలు, కుతంత్రాలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టిన రాష్ట్ర ఓటర్లకు హ్యాట్సాఫ్ చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల

మిగతా 2లో

మత్స్యకారులకు భరోసా



2లో

-గంగపుత్రుల సంక్షేమానికి పెద్దపీట

-మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1.34 లక్షల కుటుంబాలకు సాయం

-జీవో 217 రద్దుతో మత్స్యకార సహకార సంఘాల హక్కులకు రక్షణ

-ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే

-ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.2,328.89 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

కాంగ్రెస్‌కు రాజీనామా..

2లో

- ప్రవీణ్, శ్రీనాథ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు
- అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరేందుకు నేతల నిర్ణయం
- భైరతాబాద్, సోమాజిగూడ నుంచి ర్యాలీల ప్రారంభం
- జెండా ఊపి ర్యాలీలను ప్రారంభించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ నీళ్లను కాపాడే సోయి లేదా?

ఎంత నీటిని తీసుకుంది, ఏయే ప్రాంతాలకు ఎంత నీరు అందించిందో ప్రాజెక్టుల వారీగా లెక్కలు వెల్లడించాలని జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లో లెవల్, హై లెవల్ కాలువల కింద ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో, మహబూబ్‌నగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా ఎంత నీటిని సరఫరా చేశారో సంవత్సరాల వారీగా వివరించాలని నిలదీశారు. మరోవైపు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచిస్తున్న ప్రభుత్వం, ఆ పంటలకు అవసరమైన నీటిని ఎక్కడి నుంచి అందిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. నీటి తడి లేకుండా ఏ గింజా మొలకెత్తదని, కూరగాయల సాగుకు సైతం నీరు అవసరమని పేర్కొన్నారు. ఏ పంటకు ఎంత నీటిని కేటాయిస్తారో స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని కోరారు. డి-25, డి-37, డి-39, డి-40 పరిధిలోని రైతులు కనీసం చెరువులకైనా నీటిని విడుదల చేయాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు.

తెలంగాణ ప్రజల తాగు, సాగునీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. నాగార్జునసాగర్‌లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేసి, రాష్ట్రానికి దక్కాల్సిన కృష్ణా జలాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి తీరుతోనే ఏపీ జలదోపిడీకి పాల్పడుతోంది

ఆహ్వానించి కాళ్లు కడిగి, గురుదక్షిణగా తెలంగాణ నీళ్లను అప్పగించారని విమర్శించారు. అందుకే ఏపీ ప్రభుత్వం పోలవరం--బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టిందని ఆరోపించారు.నాగార్జున సాగర్‌పై ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును వారం రోజుల్లోగా నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వేలాది మంది ప్రజలతో నాగార్జున సాగర్ డ్యామ్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ జలవనరులు, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం తమ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డి అన్ని ప్రొటోకాల్స్‌ను విస్మరించి వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేయకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో అనధికారిక సమావేశానికి వెళ్లి పోలవరం--బనకచర్ల ప్రాజెక్టుకు అంగీకరించి వచ్చారని ఆరోపించారు. తాగునీటి అవసరాల పేరుతో ఏపీ ప్రభుత్వం ఇప్పుడు నాగార్జున సాగర్ జలాలను తరలించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు నీటి తరలింపు ఏ స్థాయిలో జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. తాగునీటి అవసరాల పేరుతో శ్రీశైలం ప్రాజెక్టుపై పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మించి, ప్రస్తుతం రిజర్వాయర్ నీటిని తరలించుకుపోతున్నారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

అమరావతి,స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని సాగించిన అక్రమాలు, దౌర్జన్యాలపై శాసనమండలి వైయస్సార్సీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణతో పాటు ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, కల్పలత రెడ్డి, మొండితోక అరుణ్, రుహుల్లా, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, మేరుగ నాగార్జున, వైయస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గవర్నర్ ని కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను సైతం అమలు చేయకుండా, వైయస్సార్సీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదని వైయస్సార్సీపీ నేతలు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న ఈ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి, పార్లమెంట్‌కు సిఫారసు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు.
గవర్నర్‌ను కలిసిన వారిలో అనంతరం లోక్‌భవన్ వద్ద బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడని అరాచకాలు:
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ దఫా జరిగిన దారుణమైన ఘటనలు మునుపెన్నడూ జరగలేదని గవర్నర్ కి వివరించాము. ముఖ్యంగా హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం గౌరవించకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దౌర్జన్య కాండ, దుశ్శాసన పర్వం కొనసాగించారు
. ఎంతో శాంతియుతంగా ఉండే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాలు సృష్టించడం రాష్ట్రానికి ఏమాత్రం మంచిది కాదు. కలకాలం వాళ్లే అధికారంలో ఉండిపోతామన్న ఆలోచనతో ఇంత దౌర్జన్యాలు చేస్తున్నారు. రాత్రి పోతే పగలు వస్తుంది, పగలు పోతే రాత్రి వస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

నారా దుశ్శాసనుడి చేతిలో ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం

తాడేపల్లి, భీమోదయం: ఏపీలో జరుగుతున్న అరాచకాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. రిగ్గింగులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైనంపై ట్వీట్ చేశారు. అరాచకాలకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలిచిన వీడియోలను పోస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికలు రిగ్గింగ్,
జిల్లా పరిషత్ ఎన్నికలు రిగ్గింగ్, మండల పరిషత్ ఎన్నికలు రిగ్గింగ్, ఇప్పుడు పార్టీలకు అతీతంగా జరిగే పంచాయతీ ఎన్నికలు సైతం రిగ్గింగ్. ఎన్నిక ఏదైనా చివరకు టోటల్ ప్రజాస్వామ్యమే రిగ్గింగ్. గొర్రెతోలు కప్పుకున్న తోడేలు – నారా స్వామ్యం. నారా దుశ్శాసనుడి చేతిలో పట్టపగలే ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం అని ధ్వజమెత్తారు.

రక్తపు మరకలు అంటించి..

ఏపీలో స్థానిక ఎన్నికల తీరు చూస్తే పాడె కట్టిన ప్రజాస్వామ్యం లా ఉందని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్లు వేయనివ్వకుండా, వేసినవాటిని అధికారులే చించేసిన ప్రజాస్వామ్యం, పోలింగ్ బూత్‌లను ఆక్రమించి, ప్రజల ఓట్లను అపహరించిన ప్రజాస్వామ్యం, గెలిచినవారిని ఓడినట్టుగా ప్రకటించిన ప్రజాస్వామ్యం, ఆర్వోలు, పోలీసులు, అధికార పార్టీ నేతలు కుమ్మక్కై ఫలితాలను శాసించే ప్రజాస్వామ్యం, నడిబజార్లో ప్రజాస్వామ్యానికి వెలకట్టి, పోలీసులు, అధికారులు, అధికార పార్టీ నేతలు వాటాలు పంచుకునే ప్రజాస్వామ్యం అడ్డుకోవాల్సిన ఎస్ఈసీ కూడా పచ్చముఠాలో చేరిన ప్రజాస్వామ్యం, ఐదేళ్ల మా పాలనలో సుస్థిరంగా, శాంతియుతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు రక్తపు మరకలు అంటించి, వ్యవస్థలను భ్రష్టుపట్టించిన ప్రజాస్వామ్యం అని చెప్పారు.

ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

ఎన్నికల ఫలితాలపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానిక
ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందని స్పష్టం చేశారు. ఎన్నికలు జరగకుండా ఆపేందుకు కోర్టుల్లో 63 పిటిషన్లు వేసి, బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట అడ్డంకులు సృష్టించారని, హింసకు పాల్పడుతూ ఎదురు ఫిర్యాదులు చేసిన వైసీపీ డ్రామాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదని సీఎం మండిపడ్డారు.

కూటమికి తిరుగులేని ప్రజాదరణ:
ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా ప్రజల తీర్పు కూటమికే అనుకూలంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక పోరులో కూటమి అపూర్వ విజయం సాధించిందని గణాంకాలతో వివరించారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్, మండల పరిషత్‌లలో 93.15 శాతం, మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం స్ట్రయిక్ రేట్‌ను కూటమి దక్కించుకుందని వెల్లడించారు.
2024 సార్వత్రిక ఎన్నికల్లో 39.81 శాతంగా ఉన్న వైసీపీ ఓటు బ్యాంకు, ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో 33.56 శాతానికి పడిపోయిందని, ఏకంగా 6.25 శాతం ఓట్లు ఆ పార్టీకి తగ్గాయని తెలిపారు. కూటమికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆదరణ మరింత పెరిగిందని, ఈ ఘన విజయంతో రాష్ట్రంలో 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్' ఏర్పాటైందని సీఎం పేర్కొన్నారు.

సామాన్య కార్యకర్తలు, విద్యావంతులకే జెడ్పీ పీఠాలు:
రాజకీయాల్లో కుటుంబ పాలన, ధన ప్రభావానికి తావులేకుండా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలను, విద్యావంతులను ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టామని సీఎం వివరించారు. జనాభా దామాషా పద్ధతిన అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సమన్యాయం కల్పించామన్నారు.కర్నూలు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా 25 ఏళ్లకే ఎంబీబీఎస్ పూర్తి చేసిన షేక్ షాదికను, గంపలగూడెం జెడ్పీటీసీగా ఎంటెక్ చదివిన ఎస్సీ యువతి కోట పుల్లమ్మను గెలిపించుకున్నామని చెప్పారు. మొత్తం 22 జెడ్పీ చైర్‌పర్సన్ స్థానాల్లో 12 మహిళలకే ఇచ్చామని, వీరిలో 14 మంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని తెలిపారు. అలాగే 20 జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ స్థానాల్లో 11 మహిళలకు కేటాయించగా అందులో 17 మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లేనని వివరించారు.

మత్స్యకారులకు భరోసా

అమరావతి, భీమోదయం: అలలతో పోరాటం.. ఆటుపోట్లతో సహవాసం.. ప్రాణాలను పణంగా పెట్టి సాగించే వేట.. రెక్కల కష్టాన్నే నమ్ముకుని జీవించే గంగపుత్రుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారులు, ఆక్వా రైతులు, మత్స్యరంగంపై ఆధారపడిన కుటుంబాలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి ఉన్న 1,053 కిలోమీటర్ల సముద్ర తీరం అపారమైన మత్స్య సంపదకు నిలయమని, లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారుల సంక్షేమం, ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

వేట నిషేధ సమయంలో రూ.268.60 కోట్ల ఆర్థిక భరోసా:
వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకారులకు గతంలో రూ.10 వేలుగా ఉన్న సహాయాన్ని రూ.20 వేలకు పెంచామని మంత్రి తెలిపారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా 2026-27లో తొలి విడతగా 1,28,388 కుటుంబాలకు రూ.256.776 కోట్లు విడుదల చేయగా, రెండో విడతలో మరో 5,910 కుటుంబాలకు రూ.11.82 కోట్లు మంజూరు చేశామన్నారు. మొత్తంగా 1,34,298 కుటుంబాలకు రూ.268.60 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టామని వివరించారు. సంప్రదాయ మత్స్యకారుల హక్కులను దెబ్బతీసిన జీవో 217ను రద్దు చేసి సహకార సంఘాల ప్రయోజనాలను పరిరక్షించామని చెప్పారు. మత్స్యకారుల జీవనోపాధికి భంగం కలిగించే నిర్ణయాలను సహించబోమని స్పష్టం చేశారు.ం

మహిళల భద్రతకు రూ.30 లక్షల విరాళం అందించిన శ్రీ కార్తికేయ ఫార్మా

హైదరాబాద్, నవంబర్ 21:(ప్రజా యుద్ధ నౌక):మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా శ్రీ కార్తికేయ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ)కు రూ.30 లక్షల విరాళాన్ని అందించింది. ఈ మొత్తాన్ని కౌన్సిల్‌కు చెందిన మహిళా ఫోరమ్ కార్యకలాపాల కోసం అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ నాయకత్వంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రజా–ప్రైవేటు భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ నగరంలో భద్రతను బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోలీసింగ్ కార్యక్రమాలు, సమాజ భద్రతకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రైవేటు సంస్థల సహకారాన్ని సమీకరిస్తోంది.

ఈ నేపథ్యంలో శ్రీ కార్తికేయ ఫార్మా సంస్థ అందించిన రూ.30 లక్షల విరాళం మహిళల భద్రతకు సంబంధించిన కార్యక్రమాలకు తోడ్పడనుంది. మహిళల రక్షణ, భద్రతపై అవగాహన పెంపొందించడం, సమాజంలో భద్రతా చర్యలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ఇటువంటి భాగస్వామ్యాలు దోహదపడనున్నాయి.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

హైదరాబాద్, నవంబర్ 21(ప్రజా యుద్ధ నౌక):తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, వెబ్‌సైట్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్ణయించింది. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, శ్యాం మోహన్ పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఇప్పటికే వివిధ యూనివర్సిటీల ఉద్యమకారులు, కళాకారులు, సబ్బండ వర్గాలతో జరిపిన సంప్రదింపులు, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, వాటి పురోగతిని కమిటీ సమీక్షించింది. గుర్తింపు ప్రక్రియను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన తదుపరి చర్యలపై సభ్యులు చర్చించారు.ఉద్యమకారుల వివరాల నమోదు, గుర్తింపు ప్రక్రియ కోసం ఏర్పాటు చేయనున్న ప్రత్యేక వెబ్‌సైట్ ప్రస్తుత స్థితిగతులు, ప్రారంభ గడువు, వెబ్‌సైట్ ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కీలకంగా చర్చించారు. వెబ్‌సైట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ అభిప్రాయపడింది.

కాంగ్రెస్‌కు రాజీనామా..

హైదరాబాద్, నవంబర్ 21
ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖైరతాబాద్ నాయకుడు ప్రవీణ్, సోమాజిగూడకు చెందిన శ్రీనాథ్ తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు భారీ ర్యాలీలుగా బయలుదేరారు. ఈ ర్యాలీలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో కలిసి ప్రారంభించారు.ఖైరతాబాద్‌లోని బడా గణేష్ సెంటర్ వద్ద ప్రవీణ్ నాయకత్వంలోని ర్యాలీని, సోమాజిగూడలోని మలబార్ గోల్డ్ షోరూమ్ వద్ద శ్రీనాథ్ నాయకత్వంలోని ర్యాలీని తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇరు ప్రాంతాల నుంచి బయలుదేరిన ర్యాలీలు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులతో తెలంగాణ భవన్‌కు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, రాంరెడ్డి, గజ్జెల నగేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పులి కదలికలపై నిరంతర నిఘా

అమరావతి, ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు పరిసరాల్లోని అటవీ ప్రాంతాల్లో తిరుగుతూ, ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న పులిని సురక్షితంగా పట్టుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పులి కదలికలపై నిరంతరం నిఘా పెడుతూ, ప్రజల భద్రత భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అధునాతన సాంకేతికతతోపాటు ఇతర రాష్ట్రాల నిపుణుల సహకారం తీసుకోవాలని అటవీశాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ స్వీయ పర్యవేక్షణలో ఆపరేషన్ నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించారు. పులి కదలికలు, దాని సంచార ప్రాంతాలు, ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, పులి సంచార మార్గాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సమాచారాన్ని పరిసర గ్రామాల ప్రజలకు చేరవేయాలి. స్థానిక అటవీ శాఖ బృందాలతో సమన్వయం చేసుకుంటూ హనుమాన్ బృందాలతో విస్తృతంగా గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పులి కదలికలను మరింత సమర్థవంతంగా గుర్తించేందుకు థర్మల్ డ్రోన్లు,

ఏఐ ఆధారిత కెమెరా ట్రాప్‌లు, ఇతర ఆధునిక సాంకేతిక పరికరాలను విస్తృతంగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌ను పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, ఇతర అటవీ శాఖ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో చేపట్టే చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పులి సంచరిస్తున్న ప్రాంతానికి సమీపంలోని గ్రామాల్లో ప్రజల భద్రతకు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, పశువుల కాపరులు, స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా అవసరమైన సూచనలు చేయాలన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలు, నిర్దేశిత ప్రోటోకాల్స్‌ను పాటిస్తూ, అనుభవజ్ఞులైన వన్యప్రాణి నిపుణుల సహకారంతో పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ప్రజలకుగానీ, పులికిగానీ ఎలాంటి హాని కలగకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, పులి సంరక్షణను కూడా బాధ్యతగా తీసుకుని జాగ్రత్తగా, సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు కలగకుండా అన్ని చర్యలను, అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పెద్దేవం వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా తోట రామకృష్ణ





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి ప్రతినిధి తాళ్లపూడి అభివృద్ధి, సేవలే ఎజెండాగా సర్పంచ్ అభ్యర్థి విజ్ఞప్తి తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట రామకృష్ణ గ్రామ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గత ఐదేళ్ల సేవలు, సంక్షేమ ఫలాలు మాజీ సర్పంచ్ వీరపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్‌గా పనిచేసిన కాలంలో తాను చేసిన సేవలు ప్రజలందరికీ తెలుసని తోట రామకృష్ణ పేర్కొన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అందేలా కృషి చేశామని తెలిపారు. గ్రామంలో అనేక అభివృద్ధి పథకాలు గతంలో చేశామని , ఎలాంటి పక్షపాతం లేదా ఆర్థిక లబ్ధి ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేశామని వెల్లడించారు. తనను సర్పంచి అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజలకు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈనెల 26వ తారీఖున జరుగు ఓటింగ్ లో తన ఎన్నికల గుర్తు'బుట్ట' గుర్తుకు ఓటు వేసి తనను 14 మందివార్డు సభ్యులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాను ఎప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటానని, అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తాళ్లపూడి మండలం లో సర్పంచ్ పోటీ లో 40 మంది అభ్యర్థులు.



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి, తాళ్లపూడి మండలం లో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు గా 11 గ్రామ పంచాయతీలు కు గాను 40 మంది ఎన్నికల బరి లో వున్నారు. మండలం లోనే తాళ్లపూడి, పెద్దేవం, ప్రక్కిలంక గ్రామాల్లో ఎక్కువ మంది అభ్యర్థులు 6 గురు వరకు ఎన్నికల్లో పోటీ లో వున్నారు. వేగేశ్వరపురం లో 4 గురు చొప్పున, బల్లిపాడు, పోచవరం, మలకపల్లి లో 3 గ్గురు చొప్పున, అన్నదేవరపేట, గజ్జరం, తాడిపూడి గ్రామాల్లో 2 వురు చొప్పున పోటీ లో మిగిలారు. కాగా తాళ్లపూడి మండలం లో 134 వార్డులు ఉండగా, 258 మంది పోటీ లో వున్నారని, ఎ.ఆర్వో బి. అమ్మి రాజు తెలిపారు. పోటీలో వున్న అభ్యర్థులందరికి గుర్తులు కేటాయించినట్లు తెలిపారు.


కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి దామోదర్ రావు




కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు రానున్న ఆర్టీసీ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ బలపరిచిన అభ్యర్థి బి. ప్రసాద్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావు పిలుపునిచ్చారు.క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల నేపథ్యంలో శనివారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో కొవ్వూరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పలిశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గత 75 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, కార్మిక సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో యూనియన్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కార్మికుల ఐక్యతను మరోసారి చాటాలని కోరారు.కొవ్వూరు డిపో పరిధిలో నెలకొన్న సమస్యలు, జరుగుతున్న పరిణామాలన్నీ రాష్ట్ర కార్యవర్గం దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర కమిటీలో చర్చించి, తగిన నిర్ణయాలతో కార్మికుల పక్షాన ఉద్యమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రటరీ వై.ఎస్. రావు, రీజనల్ సెక్రటరీ ప్రకాష్ బాబు, రీజినల్ అధ్యక్షులు ఏ. శ్రీను, రీజినల్ సభ్యులు కె. సుమలత, వై.డి. రావు, కొవ్వూరు డిపో కార్యదర్శి ఎం.వి. రామారావు, డిపో అధ్యక్షులు ఎస్.ఎస్. వాసులతో పాటు డిపో కమిటీ సభ్యులు, యూనియన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీక మాస చిలుకు ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ తులసి బృంద సహిత ధాత్రి నారాయణ కళ్యాణం మహోత్సవం







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారులో గల శ్రీ శిరిడి సాయి ప్రేమ మందిరంలో వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస చిలుకు ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ తులసి బృంద సహిత ధాత్రి నారాయణ కళ్యాణం మహోత్సవం ఎంతో అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో ముఖ్యంగా చిలుకు ద్వాదశి రోజు తులసి బృందా సహిత నారాయణ తులసి కళ్యాణం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తులసి కళ్యాణం రోజు తులసి వనంలో భోజనం చేసిన వారికి తులసి నారాయణ ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం వ్యవస్థాపకులు మంజుల విజయ్ కుమార్, ఆలయ అర్చకులు చండీ ప్రసాద్ శర్మ, డాక్టర్ విట్టల్ సావిత్రి దంపతులు, డాక్టర్ రాజేశ్వరరావు దంపతులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

" పెద్దేవం గ్రామ సర్పంచి కూటమిఅభ్యర్థిగా కోడి శంకరం ఖరారు





కొవ్వూరు నీలగిరి ప్రతినిధి
తాళ్లపూడి మండలం పెద్దేవం పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంది. కూటమి బలపరిచిన అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కూటమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను, కూటమి నాయకులు, కార్యకర్తలను కలుసుకుని, కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోడి శంకర ని గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగేందుకు కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పెద్దేవం పంచాయతీని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కూటమి సర్పంచ్ అభ్యర్థి కోడి శంకరం స్పష్టం చేశారు. స్థానిక కూటమినేతలతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నరు
" కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోడి శంకరంతో పాటు, 14 మంది వార్డు సభ్యులు బరిలోకి దిగుతున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, వైస్ ఎంపీపీ కల్లూరు సుబ్రహ్మణ్యంతో కలిసి సర్పంచ్ అభ్యర్థి కోడి శంకరం మీడియాతో మాట్లాడారు. గ్రామానికి సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల గుర్తు టి కప్పు సాసర్ అని గ్రామం తమను గెలిపించాలని ఓటర్లను కోరారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు, అలాగే టీడీపీ సీనియర్ నేతలు పెండ్యాల అచ్చిబాబు , కంఠ మణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారావు చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణల జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు సంపూర్ణ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందేలా కృషి కృషి చేస్తామని .. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే తమను ఆశీర్వదించి, అఖండ మెజారిటీతో గెలిపించాలని పెద్దేవం ఓటర్లకు పిలుపునిచ్చారు."ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సిద్ధార్థ దుర్గారావు బోడపాటి గంగరాజు టీ గోపి గెడ్డం విజయ్ భాస్కర్ కూటమి నాయకులు పాల్గొన్నారు

తుఫాన్ ముప్పు పొంచి ఉంది..

కల్లాల్లో ఉన్న వడ్లను వెంటనే కొనాలి: మాజీ మంత్రి హరీశ్



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు పరిధిలోని మెట్టు బండల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావుశనివారం సందర్శించారు. కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాశులను పరిశీలించి, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలు ప్రక్రియ జరగక రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో మౌలిక వసతులు లేవనే సాకుతో ఎల్ 2 గ్రేడ్ కేటాయించి 50 ఐకేపీ కేంద్రాలను, 20 ప్యాక్స్ సొసైటీలను కలిపి మొత్తం 70 కొనుగోలు కేంద్రాలను మూసివేయడం దారుణమని అన్నారు. చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లోని కేంద్రాలు కూడా ఇందులో పోవడంతో 70 గ్రామాల్లో వడ్ల కొనుగోళ్లు ఆగిపోయి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.మరోవైపు రాష్ట్రం మొత్తం మీద ఇప్పటిదాకా ప్రభుత్వం కొన్న దొడ్డు వడ్లు కనీసం లక్ష మెట్రిక్ టన్నులు కూడా దాటలేదు. గత ఏడాది ఇదే సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నాం. కానీ ఈ సంవత్సరం లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనకుండా ప్రభుత్వం కావాలనే రైతులను గాలికి వదిలేసి నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులకు సరైన మద్దతు ధర లభించడం లేదని అన్నారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎప్పుడూ వడ్ల కొనుగోళ్లకు ఇబ్బంది రాలేదు, కల్లాలకు రాగానే వెంటవెంటనే కొన్నాం. ఇప్పుడు కొత్తగా గ్రేడింగ్ పద్ధతి అని పెట్టి 70--80 సెంటర్లు మూసేశారని విమర్శించారు.ఉన్న సెంటర్లలోనూ వడ్లు కొనడం లేదు. ఇప్పటికీ మిల్లుల అలాట్‌మెంట్ జరగలేదు, గోదాముల ఏర్పాటు లేదు. కావాలనే ఆలస్యం చేస్తే రైతులు విసిగిపోయి బయట అమ్ముకుంటారని, తద్వారా ప్రభుత్వంపై భారం తగ్గుతుందని చేతులు ఎత్తేసినట్లు కనిపిస్తోందని ఆరోపించారు.

ధాన్యం కొనుగోళ్లపై తక్షణమే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రేపో మాపో తుఫాన్ వస్తుందని, భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ వర్షాలకు కల్లాల్లో ఉన్న వడ్లన్నీ తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తుఫాన్ ముప్పు ఉన్నా కనీసం టార్పాలిన్ కవర్లు ఇవ్వరు, వచ్చిన వడ్లను వెంటనే కొనరు, మిల్లులతో టైఅప్ చేయరు. కల్లాలకు వచ్చిన వడ్లను ఎత్తితే రైతుల బాధ తప్పుతుంది కదా అని సూచించారు. ఈ వానాకాలం సన్న వడ్లకు బోనస్ ఇస్తారా, ఇవ్వరా అంటూ నిలదీశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. సన్న వడ్ల బోనస్‌పై తక్షణమే జీవో విడుదల చేసి కొనుగోళ్లు చేపట్టాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

రాజ్యాంగ వారోత్సవాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి రెండోరోజు ప్రత్యేక కార్యక్రమం



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరుభారత రాజ్యాంగ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాసా ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాకా పుల్లారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, కాపు సంఘం నాయకులు గంట చిరంజీవి, బీసీ సంఘ నాయకులు కాగితం రఘు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొచ్చు బుజ్జి బాబు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సేవా సంఘ్ జాతీయ కన్వీనర్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ మాట్లాడుతూ.. అంటరానివానిగా పుట్టిన అంబేద్కర్ భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి అందించారని కొనియాడారు. రాజ్యాంగం మంచివారి చేతిలో ఉంటే పరిపాలన సక్రమంగా సాగుతుందని, చెడ్డవారి చేతిలో ఉంటే పరిపాలన కూడా అలాగే ఉంటుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. సామాన్యులు ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాధికారంలోకి రావాలని ఆకాంక్షించిన ఆయన, ప్రస్తుతం కొన్ని చోట్ల డబ్బు, రౌడీయిజంతో అధికారంలోకి రావడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కాపు సంఘం నాయకులు గంట చిరంజీవి మాట్లాడుతూ.. మనిషి మనిషిగా గౌరవంగా బతికే విధంగా అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు. భారతదేశం ఉన్నంతవరకు రాజ్యాంగం, అంబేద్కర్ చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తరిపే బంగారయ్య, బొందల లక్ష్మణ్ రావు, ఆటో యూనియన్ నాయకులు రాపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ నిబంధనలు పాటించాల్సిందే.

ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవు.

కమిషనర్ టి. వెంకన్న.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీకి క్షేత్రస్థాయి పరిశీలనలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.భవన నిర్మాణ నిబంధనలను పక్కాగా పాటించిన వాటికే అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తామని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న స్పష్టం చేశారు. శనివారం ఫాతిమా నగర్, డి-మార్ట్ (కాజీపేట), ఎక్సైజ్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కోసం నిర్మిత భవనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, మున్సిపల్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పరిశీలనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రశాంత్, టీపీఎస్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

చేపలు పట్టే వృత్తి గంగపుత్రుల దే.

జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓంప్రకాష్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. చేపలు పట్టే వృత్తి గంగపుత్రుల దే నని ప్రదేశ్ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు అన్నారు.ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని ములుగు రోడ్ లోని గంగగార్డెన్ లో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తాతల,ముత్తాతల నుండి ఇప్పటివరకు చేపలు వృత్తి తమదేనని,తమకే బి సి (ఏ) రిజర్వేషన్ ఉందని, అనేక సంవత్సరాలనుండి ప్రపంచ మత్స్య దినోత్సవం గ్రామాల నుండి రాష్ట్రం వరకు తామే జరుపుతున్నామని తెలిపారు.ఐతే ఇటీవల కొందరు ముదిరాజు లు రాజకీయం గా, ఆర్థికంగా ఎదిగి మా వృత్తిని స్వాధీనం చేసుకుని,బి సి రిజర్వేషన్ కోసం ప్రభుత్వం, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. మా వృత్తి ని, బి సి రిజర్వేషన్ ను మా నుండి విడదీస్తే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో తత్తరి రాజానంద్, జునగరి దుర్గాప్రసాద్,భద్రకాళి దేవాలయం ధర్మకర్త కల్లూరి పవన్, కుర్న వెంకటేశ్వర్లు, పొక్కుల కుమారస్వామి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడి తల పగల కొట్టించిన రామోజీ !!

- రాఘవ



చేతులెత్తి దణ్ణం పెట్ట దగిన ఏకైక వ్యక్తి

ఆందోళన చేస్తున్న ఈనాడు జర్నలిస్టులను రామోజీ రావు గూండాల చేత కొట్టించాడు.
ఈ దాడిలో న్యూస్ ఎడిటర్ ఎస్ వీ ఎస్ సుబ్బారాయుడి తల పగిలింది.
తలకు మూడు కుట్లు పడ్డాయి.
పరబ్రహ్మ మూర్తి కి కూడా తల పగుల కొట్టారు.
రామోజీ గూండాల దాడిలో అనేకమంది ఈనాడు ఉద్యోగులు గాయపడ్డారు.
ఇది నలభై తొమ్మిదేళ్ళ క్రితం నాటి మాట.

రామోజీ రావు జయంతిని రాష్ట్ర పర్వదినంగా జరపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఆనాటి విషయాలు మళ్ళీ ఇప్పుడు ఒకసారి ముందుకు వచ్చాయి.
ఈనాడు హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభమైన ప్పుడు ఆంధ్రభూమి నుంచి వచ్చిన సుబ్బారా యుడు న్యూస్ ఎడిటర్ గా చేరారు.

ఆంధ్రభూమి నుంచి అనేకమంది జర్నలిస్ట్ లు సుబ్బారాయుడు తో పాటు వచ్చి ఈనాడులో చేరారు.ఆ సమయంలో సుబ్బారాయుడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్నారు.

జర్నలిస్టులకు వేజ్ బోర్డ్ అమలు చేయాలని 1977 లో సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఈనాడు సిబ్బంది ఆందోళనకు దిగారు.

పాశం యాదగిరి, దేవులపల్లి అమర్, జమున, రత్నమాల వంటి అనేకమంది జర్నలిస్టులు ఈ ఆందోళనలో చురుగ్గా పాల్గొన్నారు.
ఈనాడు ఎదురుగా దీక్షా శిబిరం వేశారు.
వారం రోజులపాటు ఈనాడు ప్రింటింగ్ ఆగిపోయింది. రామోజీ కొందరు గూండాలను తీసుకొచ్చి దీక్షా శిబిరంలో కూర్చున్న జర్నలిస్టులపై కర్రలతో దాడి చేయించారు.
ఈ దాడిలో గూండాలు సుబ్బారాయుడు వీపు పగిలేలా కొట్టారు.
కర్రలతో తల కూడా పగులకొట్టారు.
సుబ్బారాయుడి ని హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తే, మూడు కుట్లు వేశారు.
రెండు మూడు రోజులు ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చింది.గూండాల దాడిలో సుబ్బారాయుడుతో పాటు అనేకమంది గాయపడ్డారు.

కేసు పూర్వాపరాలు

సుబ్బారాయుడు తమ్ముడు, హైకోర్టు న్యాయవాది శిష్టా వాసు తెలిపిన వివరాల మేరకు,
ఈనాడు ప్రెస్ వర్కర్స్ యూనియన్ కు, ఈనాడు యాజమాన్యానికి మధ్య హైకోర్టు లో చాలా కాలం కేసు నడిచింది. ఆందోళన చేసిన జర్నలిస్టులతో పాటు, ప్రూఫ్ రీడర్లు, కంపోసిటర్లు, మెషిన్ సెక్షన్ సిబ్బంది కూడా ఉన్నారు.హైకోర్ట్ లో యాజమాన్యానికి అనుకూలంగా తీర్పు రావడంతో, ఈనాడు ఉద్యోగులు 1996 లో సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించారు. సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఉభయులను విచారించి కొన్ని ఆదేశాలు జారీ చేశారు. ఈనాడు యాజమాన్యం ఆందోళన చేస్తున్న 37 మందిలో ఇరవై ఐదు మందిని సస్పెన్షన్ కింద చూపించింది. పది మందిని రాజీనామా చేసినట్టు చూపించింది.
ఒకరు మరణించారని, మరొకరు రిటైర్ అయ్యారని చెప్పింది. రాజీనామా చేసిన వారిలో ప్రూఫ్ రీడర్ ఎం ఎల్ ఎన్ శర్మ, ఎస్ వి ఎస్ సుబ్బారాయుడు ల పేర్లు కూడా చేర్చింది. ఉద్యోగాల నుంచి తొలగింపు పై స్టే విధించి, వారికి పరిహారం చెల్లించాలని లేబర్ కమిషనర్ ఆదేశం చారు.మరణించిన వ్యక్తికి, రిటైర్ అయిన వ్యక్తికి అప్పటివరకు రావలసిన పరిహారం చెల్లించాలని, పాతికమంది పై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేసి, ఉద్యోగాల్లోకి తీసుకోవాలని,
సస్పెన్షన్ కాలానికి సగం జీతం ఇవ్వాలని,
ఉద్యోగులపై పెట్టిన చార్జి షీట్ ను ఉపసంహరించు కోవాల ని ఆదేశించారు. ఎవరికైనా, ఎంతైనా పరిహారం చెల్లిస్తా కానీ, ఆందోళనకు నాయకత్వం వహించిన ఎస్ వీ ఎస్ సుబ్బారాయుడు కు మాత్రం పరిహారం అందకుండా చేయాలన్నది రామోజీరావు పట్టుదల. ఆ ప్రకారమే, సుబ్బారాయుడు రాజీనామా చేసినట్టు చూపించి, ఎలాంటి పరిహారం అందకుండా చేశారు. ఎందుకంటే, భవిష్యత్తులో తన సంస్థలో ఎవరూ ఆందోళన చేయటానికి కానీ, ఆందోళనకు నాయకత్వం వహించడానికి కానీ సాహసించ కూడదని హెచ్చరికగా రామోజీ చేసిన ఎత్తుగడ.
అంటే తాను ఎంత ఇస్తే అంతే తీసుకోవడం, ఏ నిబంధన గురించి ప్రశ్నించకుండా తన ఉద్యోగులు బానిసల్లా పనిచేయాలనేది రామోజీ కృత నిశ్చయం.

పత్రికారంగంలో సుబ్బారాయుడుకు చాలా మంచి పేరుంది.
ఆయన్ని ధర్మరాజు అంటారు.
" తెలుగు పత్రికారంగంలో చేతులెత్తి ఎవరికైనా దణ్ణం పెట్టాలి అంటే సుబ్బారాయుడు గారికే పెట్టాలి" అని పతంజలి గారే అన్నారు!
సాటి ఉద్యోగుల కోసం సమ్మెకు దిగి రామోజీ తో నే ఢీ కొట్టక పోతే, రాజీ పడిపోతే సుబ్బారాయుడు ఎప్పుడో ఏదో ఒక దినపత్రికకు ఎడిటర్ అయ్యేవారు. ఈనాడులో కంటే తక్కువ స్థాయిలో ఆంధ్ర ప్రభలో డిప్యూటీ న్యూస్ ఎడిటర్ గా కొంతకాలం పనిచేశారు. ఉదయం స్కూల్ ఆఫ్ జర్నలిజం ప్రిన్సిపాల్ గా కూడా కొంత కాలం పనిచేశారు. చివరి వరకు యాజమాన్యాలతో రాజీ పడకుండా దారిద్ర్యంతోనే సహజీవనం సాగిం చారు.కిడ్నీ వ్యాధితో 66 ఏళ్ల వయసులో, 2003 లో
కన్ను మూశారు. సుబ్బారాయుడు రామోజీ రావు అనే కొండను ఢీ కొని, నైతికంగా విజయం సాధించారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన జర్నలిస్టు ల ఆందోళన చరిత్రలో ఒక మైలు రాయి.
సుబ్బారాయుడు మృతిపై పాశం స్పందన "సుబ్బారాయుడు అర్ధరాత్రి కలలోకి వస్తే నిద్రలో మనకు తెలియకుండానే మన రెండు చేతులూ పైకి లేచి దండం పెడుతాయి " అని ముక్తాయింపు తో ఆంధ్ర జ్యోతి లో నేను రాసిన వ్యాసం కొన్ని జర్నలిజం పాఠశాలల్లో "నివాళి రచన " కు పాఠ్యాంశంగా ఉండేది.

చివరి తడి కోసం సీతారామ జలాలు విడుదల

- రైతుల అభ్యర్థనపై తక్షణమే స్పందించి నీటి విడుదలకు ఆదేశాలు

- వైరా --ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు గోదావరి జలాలు

- ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనున్న సాగునీరు





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 21: పంటలు ఎండిపోకుండా చివరి తడి అందించి ఆదుకోవాలంటూ రైతులు చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు.ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నాయని, చివరి తడి అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాగునీటి అవసరాన్ని వివరించి, వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడా లని కోరారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన మంత్రి తుమ్మల అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.దీంతో వైరా--ఏన్కూరు, అన్నపురెడ్డిపల్లి, రామచంద్రపురం మేజర్ కాలువలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అధికారులు విడుదల చేశారు. విడుదల చేసిన నీరు ఆదివారం నాటికి మేజర్ కాలువలకు చేరుకోనుంది. తద్వారా ఆయా కాలువల పరిధిలోని పంటలకు చివరి తడి అందే అవకాశం ఏర్పడింది. రైతుల ప్రయోజనా లను దృష్టిలో ఉంచుకుని విడుదల చేసిన గోదావరి జలాలను కేవలం పంటల సాగు అవసరాలకే వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా పొలాలకు అందేలా రైతులు సహకరించాలని కోరారు. చివరి తడి అందించడం ద్వారా పంటలను కాపాడి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.రైతుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి సాగునీరు విడుదల చేయించిన మంత్రి తుమ్మల నిర్ణయంపై ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన.

వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్.



వరంగల్ బ్యూరో నీలగిరి వర్క్.వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శనివారం జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సీపీకి పూల మొక్కలు అందించి స్వాగతం పలకగా, పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ ఉసిరి మొక్కను నాటారు.వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం, విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, వర్ధన్నపేట సీఐ వై. సంజీవరావు, జఫర్‌గఢ్ ఎస్ఐ.బొల్లం వినయ్ కుమార్, వర్ధన్నపేట ఎస్ఐ బోగం ప్రవీణ్, జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

AICC కార్యదర్శి కర్ణాటక ఇంచార్జ్ సయ్యద్ అజ్మతుల్లా ఉసేని కలసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్..



ఇటీవల ఏఐసిసి ప్రకటించిన జాబితాలో కార్యదర్శిగా నియమితులైన తెలంగాణ వర్క్స్ బోర్డ్ చైర్మన్ గౌరవనీయులు అజమతుల్లా హుస్సేన్ గారిని ఆలిండియా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమిస్తూ కర్ణాటక రాష్ట్రానికి బాధ్యతలు అప్పగించడం అయినది రానున్న రోజుల్లో కర్ణాటక రాష్ట్రంలో తిరిగి అధికారం తీసుకురావడం కోసం. కేంద్రంలో అధికారంలో తీసుకొచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టడం జరిగినది దానిలో భాగంగానే నూతనంగా దాదాపుగా 41 మందిని నూతన కార్యదర్శులుగా నియమించడం జరిగినది వీరిపై కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలో తీసుకొచ్చే బాధ్యతలను రాహుల్ గాంధీ గారు కార్యదర్శి ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ విధేయులను ఎంపిక చేయడమే కాకుండా వీరి ద్వారా తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం పార్టీ యొక్క భవిష్యత్తును నూతనంగా ఏర్పడినటువంటి 82 మంది కార్యదర్శులు ప్రధాన భూమిక పోషిస్తారని ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కరిగే గారు రాహుల్. ప్రియాంక గాంధీ కేసి వేణుగోపాల్ గార్లు తెలపడం జరుగుతోంది ఇలాంటి బాధ్యతాయుతమైన పదవిని తెలంగాణ ఆంధ్ర నుండి మొదటిసారి మైనార్టీ నాయకుడైన సయ్యద్ అద్భుతుల్లా హుస్సేన్ గారికి స్థానం కల్పించిన రాహుల్ గాంధీ గారికి ప్రియాంక గాంధీ గార్లకు మల్లికార్జున్ కరిగే గారికి కేసి వేణుగోపాల్ గారికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్

సమీక్షా అకాడమీ హైదరాబాద్, వరంగల్ Dr BR అంబేద్కర్ స్టడీ సెంటర్ కాకతీయ యూనివర్సిటీ వారు సంయుక్తంగా.

SI రిక్రూట్మెంట్ అభ్యర్థులు కొరకు గ్రాండ్ మోక్ టెస్ట్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త,ఈ పరీక్ష ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రాతీశీట. రామచంద్రం, అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ ణతీ. పుల్ల శ్రీనివాస్ ప్రారంభిశీచారు ఈ పరీక్ష కి సుమారు 300 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని సమీక్షా అకాడమీ డైరెక్టర్స్ ణతీ ఖ వాసు,ూా. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అభ్యర్థులు కొరకు పోటీ పరీక్షలు ూ× రిక్రూట్మెంట్ గురించి ప్రాతీశీట గణేష్ విలువైన సమాచారం అందించడం జరిగింది. ఈ నెల 24 ,26 తేది ల లో ఇంకా రెండు గ్రాండ్ టెస్ట్స్ నిర్వహిస్తామని సమీక్షా అకాడమీ డైరెక్టర్స్ తెలిపారు.

గేమింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర పెట్టి కేసుల్లో నిందితులకి జరిమాన రు.46000/- విధించిన.

న్యాయాధికారి దాస్యం. రంగనాధస్వామి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. శుక్రవారం రోజున హనంకొండ ఆధాలత్ స్పెషల్ సెకండ్ క్లాస్ కోర్టు పరిధి వర్ధన్న పేట, సంగెమ్, రాయపర్తి, గీసుగొండ, పోలీస్ స్టేషన్ పరిధి గురువారం శుక్రవారం రెండురోజులు 19,20, తేదీల్లో కోర్ట్ పోలీస్ సిబ్బంది వివిధ కేసుల్లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దాస్యం.రంగనాధస్వామి ముందు హాజరుపచగ వారు ఛార్జిషీట్ పరిశీలించి గెమింగ్, పెట్టి కేసులు, మోటర్ ఆక్సిడెంట్, మద్యం తదితర కేసులు 20 పైగా కేసులు విచారణ చేసి మొత్తం కేసులకి గాను నింధితులను స్వయంగా ఛార్జ్ షీట్ తొ పరిశీలించి అత్యధికంగా మద్యం సేవించిన వ్యక్తులని, గెమింగ్ ఆక్ట్, ఆక్సిడెట్ కేసులు, ఇతర పెట్టి కేసులు విచారణ చేసి అందరి మొత్తం జరిమాన రు. 36,000/– ప్రాపర్టీ 10,000/– మొతం నలభది ఆరువేలు విధించినారు, ఈ సందర్భంగా కోర్ట్ సంబంధిత పోలీస్ సిబ్బంది కుమార్, కార్తీక్, శ్యామ్, భూషణం, రాజు తదితరులు ఉన్నారు, న్యాయాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులు మళ్ళీ పునరావృతం కావొద్దని హెచ్చరిక చేస్తూ వాహన చోదకులు మద్యం తాగి వివిధ కేసులు గేమింగ్ యాక్ట్స్ మూడు ముక్కలాట, ఇతర పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది సమక్షంలో వేరు వేరుగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల పక్షాన పోరాటానికి సిద్ధం

- ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటే ప్రధాన ఎజెండా
- పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు, నిరుద్యోగులకు అన్యాయం
- –మూడేళ్లయినా కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్, పీఆర్సీ ఊసే లేదు
- గెలిపిస్తే మండలిలో మీ గొంతుకనవుతా: ఎరుకల శ్రీనివాస్ గౌడ్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 21: నీళు ్ల, నిధులు, నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లపాటు గడీల పాలన సాగిందని, ఉద్యమకారులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వాలంటరీ రిటైర్డ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (ణఖీూ) ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, జీవితాలు పణంగా పెట్టి పోరాడిన వారికి ఏమీ ఒరగలేదనే బాధతోనే తన ఉన్నతో ద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్న ఖమ్మం జిల్లా, స్వరాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై వెనుకబడిపోయిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 80 శాతం ఆదివాసీ, గిరిజన విద్యార్థులు ఉన్నప్పటికీ, వారి ఉన్నత విద్య కోసం కనీసం ఒక్క యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సకల జనులను గత పాలకులు మోసం చేశారని, బయ్యారం ఉక్కు పరిశ్రమను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు దండుకున్న నాయకులు గెలిచాక ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు.

ఉద్యోగుల సమస్యలు, జాబ్ క్యాలెండర్‌పై పోరాటం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించడం లేదని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మొత్తం ఉద్యోగుల్లో సగం మందికి పైగా ఔట్‌సోర్సింగ్ విధానంలోనే పనిచేస్తున్నారని, వారికి వచ్చే అరకొర వేతనాల్లోనూ దళారులు కమిషన్లు దండుకోవడం దారుణమన్నారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి, మన స్ఫూర్తిగా తనకు ఓటేసి గెలిపిస్తే శాసనమండలిలో వారి పక్షాన పోరాడే బలమైన గొంతుకనవుతానని ఆయన హామీ ఇచ్చారు.

ఖిలా వరంగల్ కోట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

- పురాతన కాకతీయ ఆలయాలను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలి.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.చారిత్రక ఖిలా వరంగల్ కోటను పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని పురావస్తు శాఖ అధికారులకు సూచించారు.శనివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. కుడా పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, భూసేకరణ ప్రక్రియతో పాటు పురావస్తు శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఖిలా వరంగల్ ప్రాంతాన్ని చారిత్రక, పర్యాటక ప్రాధాన్యతకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన్నారు. కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట పరిసరాల్లోని పురాతన ఆలయాలను పరిరక్షించడంతో పాటు వాటి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి పర్యాటకులు సందర్శించేలా తీర్చిదిద్దాలన్నారు.ఖిలా వరంగల్ అభివృద్ధి చెందితే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, పర్యాటక రంగంలో వరంగల్‌కు మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.



వరంగల్ చరిత్ర, కాకతీయుల వైభవం, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పేలా పురావస్తు శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీ కడియం కావ్య సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వరంగల్ డీఆర్వో విజయలక్ష్మి, కుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయి, సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, పురావస్తు శాఖ డీఈ కృష్ణ చైతన్య, లియో ప్రాజెక్ట్ ప్రతినిధి ఆనంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగర వ్యర్థాలపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం.

- జిడబ్ల్యుఎంసి – ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ సంయుక్తంగా వేస్ట్ ఆడిట్‌కు శ్రీకారం.
- 90 ఇళ్లతో పాటు వాణిజ్య, సంస్థాగత కేంద్రాల్లో సర్వే.
- వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, రీసైక్లింగ్‌పై వివరాల సేకరణ.
- ఎస్ హెచ్ జి సభ్యులు, విద్యార్థి వాలంటీర్లకు శిక్షణ

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త. వరంగల్ నగర ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ), చెన్నైకి చెందిన ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (మీూా=ఖీ) సంయుక్తంగా నగరవ్యాప్త వ్యర్థాల అధ్యయనానికి గురువారం శ్రీకారం చుట్టాయి.వెల్‌కమ్ ట్రస్ట్ (యూకే) ఆర్థిక సహకారంతో అమలవుతున్న నాలుగేళ్ల పరిశోధన, కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఈ అధ్యయనం చేపడుతున్నారు. మీూా=ఖీ, ××ు మద్రాస్, శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో చెన్నై, వరంగల్ నగరాల్లో ప్రజారోగ్యం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను శాస్త్రీయ ఆధారాలతో బలోపేతం చేయడం దీని లక్ష్యం.ఖచీ–ఝుఎఱఖ్ రూపొందించిన వేస్ట్ వైజ్ సిటీస్ టూల్ (ఔుజు) ఆధారంగా నగరంలో వ్యర్థాల ఉత్పత్తి, స్వభావం, సేకరణ, పునర్వినియోగం, రీసైక్లింగ్, పారవేత ప్రక్రియలను అధ్యయనం చేయనున్నారు. ఇందులో భాగంగా వివిధ ఆదాయ వర్గాలకు చెందిన 90 ఇళ్లతో పాటు మార్కెట్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాల్లో సర్వే నిర్వహిస్తారు. వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను పరిశీలించి పునర్వినియోగానికి అవకాశమున్న పదార్థాలను గుర్తిస్తారు.ఈ అధ్యయనం ద్వారా రోజువారీ వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, సేకరణకు నోచుకోని చెత్త శాతం, రీసైక్లింగ్ స్థాయిలతో పాటు ప్రస్తుత వ్యవస్థలోని లోపాలు, మౌలిక సదుపాయాల అవసరాలపై స్పష్టత రానుంది. తద్వారా భవిష్యత్తులో అవసర మైన పెట్టుబడులు, అభివృద్ధి పనులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలకు +ఔవీజ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదపడనుంది.

సర్వేయర్లకు శిక్షణ ఈ నెల 19, 20 తేదీల్లో వరంగల్‌లోని దివ్యదీప్తి భవన్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు, కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విద్యార్థి వాలంటీర్లకు రెండు రోజుల శిక్షణ నిర్వహిస్తున్నారు. గృహాల్లో ఉత్పత్తి అవుతున్న చెత్త పరిమాణం, వర్గీకరణ, తూకం, వివరాల నమోదు, క్షేత్రస్థాయి సర్వే పద్ధతులు, భద్రతా ప్రమాణాలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రాథమిక సన్నాహాలు, సర్వే, విశ్లేషణ, నివేదిక తయారీతో సహా మొత్తం అధ్యయనాన్ని ఏడు వారాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయి సమాచార సేకరణకు 15 రోజులు కేటాయించారు.



ఈ సందర్భంగా +ఔవీజ ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో రోజూ ఉత్పత్తి అవుతున్న చెత్త పరిమాణం, రకాలను వివిధ పద్ధతుల్లో సేకరించేందుకు విద్యార్థులు, వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అధ్యయనం విజయవంతం కావడానికి ప్రజలు మీూా=ఖీ, +ఔవీజ బృందాలకు సహకరిం చాలని కోరారు.మీూా=ఖీ ప్రతినిధి డా. ప్రతిభ గణేశన్ మాట్లాడుతూ, ఈ అధ్యయనం ద్వారా నగర వ్యర్థాల నిర్వహణపై శాస్త్రీయ సమాచారం అందుబాటులోకి వస్తుందని, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, మెరుగైన పారిశుద్ధ్య సేవలకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు మార్గం సుగమమవు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో +ఔవీజ ఆరోగ్యాధికారి డా. మల్లం రాజేష్, డా. వెంకటేశ్వర్ రావు, డా. సబా, రాజమోహన్ రెడ్డి, ఓంప్రకాష్, అవినాష్, సాయి, అనురాధ, తనిషి, అరవింద్, హరీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ ఏఎంహెచ్ఓగా కమల్ చంద్ నాయక్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌గా నూతనంగా నియమితులైన కమల్ చంద్ నాయక్ శుక్రవారం కమిషనర్ టి.వెంకన్నను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, నగర పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.

గ్రామ అభివృద్ధి నా దయ్యం





బషీరాబాద్ 21 నవంబర్ (నీలగిరి వార్త) మైల్వార్ గ్రామంలో బషీరాబాద్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీ అబ్దుల్ ఖాలిద్ టవర్ ప్రాంతం నుండి వ్యవసాయ భూములకు రైతులు సులభంగా వెళ్లేందుకు వీలుగా నూతన మోరం రహదారి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ శ్రీమతి సీమా సుల్తానా మరియు ఉపసర్పంచ్ శ్రీ తమన్న గారి ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోంది ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఇంకా గ్రామంలోని ఏ సమస్య ఉన్న ప్రతి ఒక్క సమస్య మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ప్రతి సమస్య తీరుస్తామంటూ సర్పంచ్ సీమ సుల్తానా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు

తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి ఏఐసీసీ కీలక బాధ్యతలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త.. తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి కాంగ్రెస్ అధిష్టానం మరో కీలక బాధ్యతలను అప్పగించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆయనను కర్ణాటక రాష్ట్ర ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించింది.గత 25 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.ఇప్పటికే తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు తాజాగా ఏఐసీసీ స్థాయిలో మరో ముఖ్యమైన బాధ్యత లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.కర్ణాటక రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతానికి, నాయకులు, కార్యకర్తల సమన్వయానికి ఆయన తన అనుభవంతో కృషి చేస్తారని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజే సారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కి చెందిన రంగా రెడ్డి జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ ఆయాజ్ అహ్మద్ ఖాన్ వారిని కలిసి శాలువా తో సత్కరించి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.


జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ ను కలిసిన ఎస్.సుభాష్ కుమార్



హైద్రాబాద్ నవంబర్ 21(నీలగిరి వార్త);:జాతీయ సఫాయి కర్మచారి కమిషన్, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, సభ్యులు కరమ్ సింగ్ కర్మ తెలంగాణ రాష్ట్రంలో పర్యటన సందర్భంగా వాల్మీకి సఫాయి కర్మచారి సంఘ్ నాయకులు,సామాజిక సేవకులు ఎస్.సుభాష్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో సఫాయి కర్మచార్ ల సమస్యలపై కలిసి వినతి ప్రెరం సమర్పించారు.ఈ సందర్భంగా
వివిధ ప్రభుత్వ శాఖలు మరియు బ్యాంకుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను తెలుసుకుంటున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తాంజని హామీ ఇచ్చారు.

ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు చెక్కుల పంపిణి


తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కోల శ్రీనివాస్




రసంగా రెడ్డి జిల్లా (నీలగిరి వార్త)నవంబర్ 21; విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో, శ్రీరామ్ గ్రూప్ సహకారంతో నేడు జెల్లుగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక నగదు ప్రోత్సాహ కాలు అందజేశారు.గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో విద్యా ప్రతిభను అభినందిస్తూ చెక్కును అందజేశారు.అనంతరం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. మహేశ్వరం యమండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ.2 కోట్ల ప్రైజ్ మనీ అందించే లక్ష్యంతో విద్యార్థుల్లో విద్యాపరమైన పోటీ తత్వాన్ని, సాధించాలనే తపనను పెంపొందించాలని కోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా శ్రీనివాస్, శ్రీరామ్ గ్రూప్ రీజినల్ మేనేజర్ సోమ శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. మేనేజర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. జిల్లా అధ్యక్షులు పురం మహేందర్ రెడ్డి, డా. ఏం. స్వప్న, టిఆర్ఎస్ నాయకులు సుచరిత రెడ్డి, వినోద్,, జాలా శివ యాదవ్, నర్సింలు , మరియు ఇతర పార్టీ నాయ కులు, కార్యకర్తల సమన్వయంతో నిర్వహిం చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉప ప్రధానోపాధ్యాయులు ఈ కార్య క్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించడంతో పాటు, మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్ఫూర్తిని స్తాయని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను గుర్తిం చడం, వారి కృషికి తగిన ప్రోత్సాహం అందిం చడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రజాసేవలో దూసుకెళ్తున్న యువ నాయకత్వం

యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 9వ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం..





మియాపూర్ నీలగిరి వార్త: ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, ఆరోబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో మియాపూర్ లోని మొండో స్కోలరిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్ ,మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సీఈఓ విద్యా హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఇలాంటి మెగా వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల చూపిస్తున్న చొరవను, నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.
ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 400 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, నిపుణులైన వైద్యుల సంప్రదింపులు, అవసరమైన మందులు, ఆరోగ్యంపై తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి మమతా హాస్పిటల్ సహకారంతో ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు.మియాపూర్ ప్రాంతంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజలతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, మందుల పంపిణీ, వేసవి చలివేంద్రాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, జ్యామితీ పెట్టెల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, వృద్ధులకు పండ్ల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, దివ్యాం గులకు సహాయం, యువత కోసం క్రీడా కార్యక్ర మాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, పారిశుధ్య కార్మికులకు ఆహార పంపిణీ, పర్యావరణ పరిరక్షణ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.
లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న వైద్య సేవలు
గతంలో నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, కంటి ఆపరేషన్లు, ఎంఆర్ఐ, సీటీ స్కాన్లు తదితర వైద్య పరీక్షలు, చికిత్సలు పొందిన పలువురు లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ అనుభవాలను పంచుకున్నారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు ఉచిత వైద్య చికిత్సలు అందించడంలో సహకరించిన యల మంచి ఉదయ్ కి, మమతా హాస్పిటల్ యాజమా న్యానికి , క్యాంపు ఇంచార్జ్ ఆంజనేయులు గారికి కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చయ్యే శస్త్రచికిత్సలను ఉచితంగా పొందడంతో పాటు, ఆసుపత్రి అడ్మిషన్, రవాణా సౌకర్యం వంటి సహాయాలు అందడం తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ 9వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతానికి సహకరించిన మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి, దాతలకు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, పాఠశాల ప్రాంగణంలో ప్రజోపయోగమైన ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిం చేందుకు అవకాశం కల్పించిన మొండో స్కోలరిస్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వడ్డే శివ ప్రసాద్ కి, ప్రిన్సిపాల్ కస్తూబా గారికి, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన భవన యజమాని సత్యనారాయణ గారికి హృదయపూ ర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
ఆరోబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయన కి, జనరల్ సెక్రటరీ లోకేష్ కి, రమేష్ కి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, కాలనీ వాసులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమిష్టి సహకారంతోనే ఈ వైద్య శిబిరంవిజయవం తమైందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో అనిత, జాహ్నవి, జ్యోష్ణ, పెద్దలు ఆలపాటి శివాజీ , మహేశ్వర్ రెడ్డి, మన్నేపల్లి సాంబశివరావు, పట్వారీ శశిధర్, రవీంద్ర రెడ్డి, గణేష్, నడిమింటి కృష్ణ, రాంచందర్ గౌడ్, రవి కుమార్, సత్యనా రాయణ, లక్ష్మణ్ రావు, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సాంబశివరావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, శ్రీనివాసు, శరత్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, సాయినిఖిల్, వినోద్, గిరి, అనిల్, కామినేని వాసు, కార్తీక్, వలభనేని నరసింహారావు, ప్రకాష్, సత్య, సతీష్, శేషగిరిరావు, శేఖర్, శశి, సుబ్బారావు, నరసిం హారావు, శ్రీజిత్, రమేష్, గోపాల్, రాజేష్, వాసు, చాణుక్య, మహేష్, సుజాత, పద్మ, రాము, కిరణ్, వైభవ్, సత్యం, సత్యం, రేఖ, మధు, బాబ్జి, అంజన్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో సత్య ఏజెన్సీస్ రెండో షోరూమ్ ప్రారంభం -- వనస్థలిపురంలో భారీ ప్రారంభోత్సవ ఆఫర్లు!

వనస్థలిపురం నీలగిరి వార్త :
హైదరాబాద్ నగరంలో వినియోగదారులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో సత్య ఏజెన్సీస్ తన రెండో షోరూమ్‌ను వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభించింది.
ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, వినియోగదారుల ఆదరణ, నమ్మకమే సత్య ఏజెన్సీస్ అభివృద్ధికి ప్రధాన బలమని తెలిపారు. హైదరాబాద్‌లో రెండో షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లతో పాటు అదిరిపోయే బహుమతులను ప్రకటించారు!

– ఎంపిక చేసిన ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లు.
– కొనుగోళ్లపై ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్లు.
– సులభమైన జుమీ× సదుపాయాలు, జీరో డౌన్ పేమెంట్.
– టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, మొబైల్స్ తదితర గృహోపకరణాలపై ప్రత్యేక ఆఫర్లు.
– ప్రతి 3 గంటలకు ఒక అదృష్ట విజేతకు సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్ బహుమతిగా అందించే ప్రత్యేక బహుమతి కార్యక్రమం!
వనస్థలిపురం ప్రాంత ప్రజలు ఈ అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు, బహుమతుల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు.



సత్య ఏజెన్సీస్ -- మీ నమ్మకానికి చిరునామా!



పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదేమో: ఆర్బీఐ గవర్నర్

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్‌లోని స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు బంగాళదుంపలు త్వరగా ఉడకాలంటే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఎక్కువకాలం ఇదే స్థాయిలో కొనసాగితే ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై మోపక తప్పదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. ప్రస్తుతం చమురు కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని చెప్పారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకమని అన్నారుఇంధన ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం కూడా పెరిగే ప్రమాదం ఉందని దీంతో వడ్డీ రేట్లు, వినియోగదారుల ఖర్చులు, రవాణా వ్యయం వంటి అంశాలపై ప్రభావం పడొచ్చని ఆర్బీఐ గవర్నర్ పేర్కొన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం విదేశీ మారక నిల్వలను కాపాడేందుకు ఇప్పటికే పలు చర్యలు ప్రారంభించింది. బంగారం, వెండి దిగుమతి సుంకాలను 15 శాతానికి పెంచడం, ఇంధన వినియోగాన్ని తగ్గించాలంటూ ప్రజలకు పిలుపునివ్వడం వంటి చర్యలు తీసుకుంది.

బంగారంపై కేంద్రం సంచలన నిర్ణయం..

త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్' పాలసీ!



ఢిల్లీ, మే 13 దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం (జవత్‌తీశ్రీ +శీజవతీఅఎవత్) కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్ పాలసీ' తీసుకురానున్నట్లు సమాచారం. ఈ పథకం ద్వారా ప్రజల ఇళ్లలో నిల్వగా ఉన్న బంగారాన్ని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 10 గ్రాముల బంగారం ఉన్నా బ్యాంకులో డిపాజిట్ చేసే అవకాశం కల్పించాలనే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ..

భారతీయుల వద్ద సుమారు 30,000 టన్నుల బంగారం నిల్వగా ఉందని అంచనా. అయితే ఈ బంగారం ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోవడంతో దేశానికి పెద్దగా ఉపయోగం లేదు. దీంతో ఏటా భారీ స్థాయిలో బంగారం దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. ఈ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. రూపాయి విలువ కూడా ప్రభావితమవుతోంది. కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ ద్వారా ప్రజలు తమ బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే దానిపై వడ్డీ పొందే అవకాశం ఉంటుంది. అదనంగా పన్ను మినహాయింపులు కూడా ఇవ్వాలని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల సామాన్యులు ఇంట్లో ఖాళీగా ఉన్న బంగారంతో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

గుండె జబ్బులకు కేవలం కొలెస్ట్రాల్, బీపీ మాత్రమే కాదు, ఇవి కూడా కారణమే.. హెచ్చరిస్తున్న వైద్యులు..


గుండె జబ్బులు అంటే చాలామంది వెంటనే కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, ధూమపానం లేదా వ్యాయామం లేకపోవడం వంటి కారణాలనే గుర్తు చేసుకుంటారు. అయితే వైద్య నిపుణులు ఇప్పుడు మరో కీలక అంశంపై హెచ్చరిస్తున్నారు. శరీరంలో నిశ్శబ్దంగా ఉండే హార్మోన్ల అసమతుల్యతలు కూడా గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలవని వారు చెబుతున్నారు. ముఖ్యంగా గుండె పరీక్షలు సాధారణంగానే కనిపించినా, లోపల హార్మోన్ సమస్యలు గుండెకు ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్లు శరీరంలోని రసాయన సందేశ వాహకాలు. ఇవి మెటబాలిజం నుంచి గుండె స్పందన వరకు అనేక కీలక పనులను నియంత్రిస్తాయి. ఈ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటే ప్రభావం ఒక్క భాగానికే పరిమితం కాకుండా మొత్తం శరీరంపై పడుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యంపై దీని ప్రభావం నెమ్మదిగా కనిపించకుండా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

థైరాయిడ్ సమస్యలు ఉంటే..

థైరాయిడ్ సమస్యలు గుండె ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపే ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తిస్తున్నారు. హైపోథైరాయిడిజం అంటే థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉండటం, హైపర్‌థైరాయిడిజం అంటే అధికంగా ఉండటం ఈ రెండూ గుండెకు హానికరమే. థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉంటే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం ఉంటుంది. అదే హార్మోన్ అధికంగా ఉంటే గుండె వేగంగా కొట్టుకోవడం, హృదయ స్పందనలో అసమతుల్యత, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి థైరాయిడ్ సమస్యల లక్షణాలు చాలాసార్లు గుర్తించకుండా పోతాయి. అలసట, బరువు పెరగడం లేదా తగ్గడం, శక్తి లేకపోవడం వంటి లక్షణాలను చాలామంది ఒత్తిడి లేదా వయసు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు.

ఒత్తిడి హార్మోన్ ప్రభావం..

ఇక కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒత్తిడిని ఎదుర్కొనే సమయంలో కార్టిసాల్ ఉపయోగపడుతుంది. కానీ దీర్ఘకాలంగా ఇది అధిక స్థాయిలో ఉంటే అధిక రక్తపోటు, శరీరంలో వాపు, పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం, మెటబాలిక్ సమస్యలు వంటి ప్రమాదాలు పెరుగుతాయి. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం కూడా అధికమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హార్మోన్ల సమస్యలు ఒక్కటే కాకుండా పరస్పరం కలిసిపోవడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. ఉదాహరణకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ రక్తనాళాలను దెబ్బతీసి కొవ్వు పేరుకుపోవడాన్ని వేగవంతం చేస్తుంది. మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల గుండెకు సహజ రక్షణ తగ్గుతుంది. పురుషుల్లో టెస్టోస్టెరాన్ అసమతుల్యత కూడా మెటాబాలిక్ మార్పుల ద్వారా గుండె



ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు..

హార్మోన్ సంబంధిత గుండె సమస్యలను గుర్తించడం కష్టమవడానికి ప్రధాన కారణం ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడమే. అలసట, నిద్రలేమి, మూడ్ మార్పులు, బరువు పెరగడం వంటి లక్షణాలను చాలామంది జీవనశైలి సమస్యలుగా తీసుకుంటారు. కానీ లోపల హార్మోన్ల అసమతుల్యత గుండెపై ప్రభావం చూపుతూనే ఉంటుంది. అందుకే ఇప్పుడు వైద్యులు సాధారణ కొలెస్ట్రాల్, బీపీ పరీక్షలతోపాటు హార్మోన్ పరీక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కారణం తెలియని అధిక రక్తపోటు, గుండె స్పందనలో అసమతుల్యత లేదా మెటాబాలిక్ సమస్యలు ఉన్నవారిలో హార్మోన్ స్థాయిలను పరీక్షించడం అవసర మని చెబుతున్నారు. హార్మోన్ అసమతుల్య తలను ప్రారంభ దశలో గుర్తిస్తే చాలావరకు నియంత్రించవచ్చు.

విదేశీ సూపర్ ఫుడ్స్ కోసం వెతకాల్సిన పనిలేదు.. వంటింట్లోనే ఉన్నాయి..

విదేశీ సూపర్‌ఫుడ్స్ కోసం వెతకాల్సిన అవసరం లేకుండానే భారతీయ వంటగదిలోనే ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పదార్థాలు దాగి ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ వాడే కొన్ని సాధారణ మసాలా దినుసులు కూడా బెర్రీల వంటి సూపర్‌ఫుడ్స్‌కు సమానమైన యాంటీఆక్సిడెంట్ శక్తిని అందించగలవని తాజా సూచనలు వెల్లడిస్తున్నాయి. బెర్రీలు, నట్స్, ఆలివ్ ఆయిల్, ఆకుకూరలు వంటి సూపర్‌ఫుడ్స్ ఆరోగ్యానికి మంచివని ఫిట్‌నెస్ నిపుణులు తరచూ సూచిస్తుంటారు. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి ప్రయోజనాలు కలిగిస్తాయి.

అర టీస్పూన్ మోతాదులో చాలు..

అయితే ఇంట్లోనే ఉండే జీలకర్ర, దాల్చిన చెక్క, లవంగం వంటి మసాలాలు కూడా శరీరానికి సమానంగా మేలు చేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. సరైన మసాలాలను కేవలం అర టీస్పూన్ మోతాదులో తీసుకున్నా ఒక బౌల్ బెర్రీలకు సమానమైన యాంటీఆక్సిడెంట్ శక్తిని పొందవచ్చని చెబుతున్నారు. ఈ ప్రత్యేక మిశ్రమంలో అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, ఒక చిటికెడు లవంగం పొడి ఉంటాయి. ఈ కలయిక జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర మెటబాలిజాన్ని కూడా బలోపేతం చేస్తుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు.

దాల్చిన చెక్క..జీలకర్ర.

దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని పలు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. జీలకర్ర జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఇది ఉపయోగకరంగా ఉంటుంది. లవంగంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు ఉండటంతో శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. ఇక ఈ మసాలా మిశ్రమాన్ని గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. అలాగే భోజనం మీద చల్లి తీసుకోవచ్చు లేదా రోజువారీ ఆహారంలో



భాగంగా చేర్చుకోవచ్చు.

ఈ మిశ్రమం పరిమాణంలో చిన్నదైనా శరీర కణాల స్థాయిలో పనిచేసి మెటబాలిక్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఒకేసారి ఎక్కువగా తీసుకోవడం కంటే ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవడమే ముఖ్యమని సూచిస్తున్నారు. సరైన ఆహార ఎంపికలు ఆరోగ్యంపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయని, ఆరోగ్య సంరక్షణ ఎప్పుడూ క్లిష్టంగా ఉండాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

తేనెలో అసలు ఎన్ని రకాలు ఉన్నాయో.. ఏది ఎలాంటి రుచిని అందిస్తుందో తెలుసా..?

ఎశీఅవఎ । తేనె బంగారు రంగు, మధురమైన వాసన, సహజ గుణాలతో ప్రసిద్ధి చెందిన ఆహార పదార్థం. శతాబ్దాలుగా ఇది ఆహారంగానే కాకుండా సంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగంలో ఉంది. పూల నుంచి తేనెటీగలు సేకరించే మకరందం ఆధారంగా తేనె రుచి, రంగు, గాఢత్వం మారుతూ ఉంటాయి. అందుకే అన్ని తేనెలు ఒకేలా ఉండవు. కొన్ని తేనెలు తేలికపాటి రుచితో ఉంటే, మరికొన్ని బలమైన గాఢమైన రుచిని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కొన్ని ముఖ్యమైన తేనె రకాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు. తేనెటీగలు ఏ పూల నుంచి మకరందాన్ని సేకరిస్తాయో దానిపైనే తేనె ప్రత్యేకత ఆధారపడి ఉంటుంది. ఒకే రకం పూల నుంచి సేకరించిన మకరందంతో తయారైనది మోనోఫ్లోరల్ హనీగా పిలుస్తారు. వివిధ పూల నుంచి సేకరించిన మకరందంతో తయారయ్యేది వైల్డ్ ఫ్లవర్ లేదా మల్టీఫ్లోరల్ హనీగా ఉంటుంది.

ప్రభావితం చేసే పలు అంశాలు..

వాతావరణం, నేల స్వభావం, ప్రాసెసింగ్ విధానం కూడా తేనె రుచిని ప్రభావితం చేస్తాయి. అకేసియా తేనె చాలా లేత రంగులో ఉండి స్వల్ప పూల వాసనతో మృదువైన తీపి రుచిని కలిగి ఉంటుంది. అధిక ఫ్రక్టోజ్ ఉండటం వల్ల ఇది చాలా కాలం ద్రవరూపంలోనే ఉంటుంది. టీ, పెరుగు, పండ్లపై



చల్లుకోవడానికి లేదా సలాడ్ డ్రెస్సింగ్‌లలో ఉపయోగించడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. అలాగే న్యూజిలాండ్‌లో పెరిగే మనూకా మొక్క మకరందం నుంచి మనూకా తేనె తయారవుతుంది. దీనికి గాఢమైన, కొంచెం చేదు కలిగిన ప్రత్యేక రుచి ఉంటుంది. యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా ఆరోగ్యపరంగా కూడా దీనికి మంచి పేరు ఉంది. వేడి పానీయాలు, మారినేడ్స్ లేదా నేరుగా తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

క్లోవర్ తేనె వినియోగం ఎక్కువ..

వైల్డ్ ఫ్లవర్ తేనె వివిధ రకాల పూల నుంచి సేకరించిన మకరందంతో తయారవుతుంది. ఈ తేనె రుచి, రంగు కాలానుసారం మారుతూ ఉంటుంది. కొన్ని తేనెలు తేలికపాటి రుచిని కలిగి ఉండగా, మరికొన్ని గాఢమైన రుచిని ఇస్తాయి. వంటలు, బేకింగ్, బ్రెడ్‌పై రాయడానికి దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఎక్కువగా వినియోగించే తేనెల్లో క్లోవర్ తేనె ఒకటి. లేత బంగారు రంగు, మృదువైన తీపి రుచి దీనికి ప్రత్యేకత. టీ, టోస్ట్, సీరియల్స్, బేకరీ పదార్థాల్లో దీన్ని సాధారణంగా ఉపయోగిస్తారు. బక్‌వీట్ తేనె గాఢమైన రంగు, మందమైన గాఢత్వంతో ఉంటుంది. మొలాసిస్ తరహా రుచి, స్వల్ప పొగ వాసన కలిగి ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ తేనెను బలమైన రుచులను ఇష్టపడేవారు ఎక్కువగా తీసుకుంటారు. జింజర్ బ్రెడ్, స్పైసీ కేక్స్ వంటి బేకింగ్ వంటల్లో ఇది బాగా సరిపోతుంది.

పేస్ట్రీలు, కేకులకు అయితే..

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రసిద్ధి చెందిన హీతర్ తేనె గాఢ అంబర్ రంగులో ఉండి జెల్లీ తరహా టెక్స్చర్ కలిగి ఉంటుంది. పూల వాసనతోపాటు చెక్క వాసన కలిసిన ప్రత్యేక రుచి ఉంటుంది. చీజ్, రోస్ట్ చేసిన మాంసాహార వంటకాలు, క్రంపెట్స్‌తో ఇది బాగా సరిపోతుంది. సిట్రస్ పూల మకరందం నుంచి తయారయ్యే ఆరెంజ్ బ్లాసమ్ తేనెకు సున్నితమైన నారింజ వాసన ఉంటుంది. డెజర్ట్స్, హెర్బల్ టీలు, సలాడ్ డ్రెస్సింగ్‌లలో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. పేస్ట్రీలు, కేకులకు కూడా ఇది మంచి కాంబినేషన్‌గా ఉంటుంది. ఇక ముడి తేనెని ఎక్కువగా వేడి చేయకుండా సహజ రూపంలోనే ఉంచుతారు.



ప్రశాంత్ వర్మకు షాక్?..
వైష్ణవ్ తేజ్‌తో ప్రైమ్‌షో 'హను-మాన్ 2' అనౌన్స్‌మెంట్

టాలీవుడ్‌లో అందరినీ షాక్‌కి గురిచేస్తూ 'హను-మాన్ 2' సినిమాపై ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అధికారిక ప్రకటన చేసింది. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా, విభిన్న కథలతో ఆకట్టుకునే విఐ ఆనంద్ దర్శకత్వంలో ఈ భారీ పాన్-ఇండియా సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రానికి 'హను-మాన్ 2 -- ది రైజ్ ఆఫ్ వానరాస్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'ఊరు పేరు భైరవకోన' వంటి ఫాంటసీ, థ్రిల్లర్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న విఐ ఆనంద్, ఈసారి సరికొత్త పౌరాణిక ఫాంటసీ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.తాజాగా విడుదల చేసిన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో కాషాయ వస్త్రం కట్టుకున్న వైష్ణవ్ తేజ్ కండలు తిరిగిన శరీరంతో వెనుకకు తిరిగి నిలబడి ఉండగా, ఒక భారీ హనుమంతుడి తోక ఆయనను చుట్టుకుని ఆకాశంలోకి ఎత్తుతున్నట్లుగా పోస్టర్‌ను ఎంతో ఆకట్టుకునేలా రూపొందించారు. మొదటి భాగం 'హను-మాన్' సినిమాను నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సీక్వెల్‌ను కూడా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది.

మరోవైపు, ఈ ప్రకటన ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీసింది. మొదటి భాగం 'హను-మాన్'కు దర్శకత్వం వహించిన ప్రశాంత్ వర్మ, ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రిషబ్ శెట్టి హీరోగా 'జై హనుమాన్' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే 'హను-మాన్' కథ, సీక్వెల్ హక్కులు తమ నిర్మాణ సంస్థకే చెందుతాయని భావిస్తున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, ఇప్పుడు వైష్ణవ్ తేజ్ -- విఐ ఆనంద్ కాంబినేషన్‌లో నేరుగా 'హను-మాన్ 2' ప్రకటించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుండగా, ఇందులో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలో వెల్లడించనుంది.



బహిరంగంగా ఆమెకి క్షమాపణ చెప్పిన నభా నటేష్

అందాల తార నభా నటేష్ (చీుఎష్ట్రు చీ్‌వంష్ట్ర) గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది ప్రస్తుతం పలు క్రేజీ పాన్-ఇండియా సినిమాలతో బిజీగామారింది. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభు (హుఋఋఎష్ట్రబ)ఆమె కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెల్సిందే. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నభా, తాజాగా తన తల్లికి బహిరంగంగా క్షమాపణలు చెప్పకొచ్చింది. అది ఆమె ఫన్నీగానే పెట్టినా కూడా ప్రతి కూతురు కూడా దానికి కనెక్ట్ అవుతారు. ఏ విషయంలో అయినా తల్లినే కరెక్ట్ అని, ఆమె మాటలు వినకుండా ఉన్నందుకు తాను ఇప్పుడు బాధ పడుతున్నట్లు తెలిపింది. అందుకే సోషల్ మీడియా ద్వారా అమ్మకి సారీ అంటూ పోస్ట్ పెట్టింది. భాషలు నేర్చుకోండి

ఇటీవల నాకు తెలిసొచ్చిన ఒక నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకుంటున్నాను. అమ్మ సలహాలను ఎన్నో ఏళ్లుగా పట్టించుకోకుండా, నాకే ఎక్కువ తెలుసని అనుకున్నాను. కానీ ఇప్పుడు ఒప్పుకోక తప్పడం లేదు.. మా అమ్మ చెప్పేది కరెక్టే. ఏం తినాలి, ఎప్పుడు పడుకోవాలి, అతిగా ఆలోచించడం ఎప్పుడు ఆపాలి.. ఆఖరికీ నా కడుపు సహకరించనప్పుడు ఏం చేయాలి అన్నదానికీ అమ్మ దగ్గర సమాధానం ఉంటుంది. కానీ నేనేం చేస్తాను? గూగుల్‌లో వెతుకుతాను, రీల్స్ చూస్తాను, ఫ్రెండ్స్‌ని అడుగుతాను, ఏవేవో చిట్కాలు ప్రయత్నిస్తాను. మొదట అడగాల్సిన అమ్మను తప్ప అందరినీ అడుగుతాను' అంటూ తన అలవాట్లను ఎంతో సహజంగా, ఫన్నీగా రాసుకొచ్చింది. అంతేకాకుండా, అందరి ముందు ఈ నిజాన్ని ఒప్పుకోవడం కొంచెం కష్టంగానే ఉన్నా ఈసారి కూడా అమ్మే కరెక్ట్ అని అంగీకరించింది. అమ్మ మాట విననందుకు ఇది తన బహిరంగ క్షమాపణ అని పేర్కొంటూ, 'నేను ముందే చెప్పాను కదా' అనేలోపే... సారీ అమ్మా!' అంటూ హార్ట్ ఎమోజీతో ఈ పోస్ట్‌ను ముగించింది.

ఎవరికో నిరూపించుకోవాల్సిన అవసరం లేదు'



నటి కీర్తి సురేశ్ తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన రూమర్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో పలువురు నటులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ గతంలో ప్రచారం జరిగినప్పుడు బాధపడినట్లు తెలిపారు. తాజాగా తన చిత్రం 'సత్యవాన్ సావిత్రి' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో భర్త ఆంటోనీ తటిల్‌తో తన అనుబంధం, రూమర్స్‌పై స్పందించారు.

ఆ వార్తలు నన్ను బాధించేవి

'ఇండస్ట్రీలో నటులతో నాకు సంబంధాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలు నన్ను బాధించేవి. ఎందుకంటే ఇప్పటివరకు నేను ఒక్కరితోనే ప్రేమలో ఉన్నాను. అది కూడా ఆంటోనీతోనే. ఈ రూమర్స్‌పై ఏమైనా స్పందించాలా? అని ఆంటోనీ నన్ను అడిగేవాడు. కానీ అంతకుమించి ఎప్పుడూ నన్ను ప్రశ్నించలేదు. మా ఇద్దరికీ ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు.. నేను ఎవరికో నిరూపించుకోవాల్సిన అవసరం కూడా లేదు. అందుకే అలాంటి వార్తలను పట్టించుకోను' అని కీర్తి స్పష్టం చేశారు.

15 ఏళ్ల పాటు ప్రేమలో..

'నా భర్త ఆంటోనీ చాలా మంచి వాడు. నా కెరీర్‌కు ఆయన ఎంతో మద్దతుగా నిలుస్తుంటారు. నేను నిరాశలో ఉన్నప్పుడు ధైర్యం చెబుతూ, ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తారు. ఆంటోనీకి సినిమా రంగానికి సంబంధించిన హడావుడి, ప్రచార కార్యక్రమాలు పెద్దగా ఇష్టం ఉండవు. అందుకే ఆయనను ఇబ్బందికర పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలని అనుకోను' అని తెలిపారు. కాగా సుమారు 15 ఏళ్ల పాటు ప్రేమలో ఉన్న కీర్తి సురేశ్, ఆంటోనీ తటిల్ 2024లో వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే.

ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్..
భారత జట్టు ప్రకటన



వడోదర వేదికగా నవంబర్ 26 నుంచి ఇంగ్లండ్‌తో మొదలుకానున్న ఐదు మ్యాచ్‌ల టీ20× సిరీస్ కోసం బీసీసీఐ శుక్రవారం భారత మహిళల అండర్-19 జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు వికెట్ కీపర్ భవికా అహిరే సారథ్యం వహించనుంది. బౌలింగ్ ఆల్‌రౌండర్ అనాది తగ్దే వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యింది. 2027 ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌కు సన్నాహకంగా మన అమ్మాయిలకు ఈ సిరీస్ ఉపయోగపడనుంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లకు వడోదర వేదిక కానుండగా, మిగిలిన మూడు మ్యాచ్‌లకు సూరత్ ఆతిథ్యమివ్వనుంది. నవంబర్ 26న తొలి టీ20, 28న రెండో టీ20, డిసెంబర్ 1న మూడో టీ20,3న నాలుగో టీ20, 6న చివరి టీ20 జరగనుంది.

మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు..

తొలి టీ20- నవంబర్ 26, వడోదర

రెండో టీ20- నవంబర్ 28, వడోదర

ఇంగ్లండ్‌పై ఆల్‌రౌండ్ షో..
చరిత్ర సృష్టించిన ఆసీస్ ఆల్‌రౌండర్

మెల్‌బోర్న్ వేదికగా శనివారం రాత్రి ఆస్ట్రేలియాఐ ఇంగ్లండ్ మధ్య జరిగిన హైవోల్టేజీ మ్యాచ్ అభిమానులను అలరించింది. మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్‌లో భారత సంతతి క్రికెటర్ నిఖిల్ చౌదరి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో హీరోగా నిలిచాడు.నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నిఖిల్ చౌదరి ఛేదన సమయంలో ఉండే ఒత్తిడిని తట్టుకొని 38 బంతుల్లోనే 66 పరుగులు సాధించి ఆసీస్ గెలుపుకు బాటలు వేశాడు. నిఖిల్ చౌదరికి ఇదే తొలి అంతర్జాతీయ టీ20 ఫిఫ్టీ కావడం విశేషం. అంతకముందు బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.ఈ నేపథ్యంలోనే నిఖిల్ చౌదరి ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అదేంటంటేఐ ఇంగ్లండ్‌తో టీ20ల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన రెండో ఆసీస్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. 2018లో హోబర్ట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన టీ20లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి గ్లెన్ మ్యాక్స్‌వెల్ (58 బంతుల్లో 103 నాటౌట్) అజేయ సెంచరీ సాధించి తొలి స్థానంలో నిలిచాడు.



రెండో స్థానంలో నిఖిల్ చౌదరి ఉండగాఐ మూడో స్థానంలో జార్జ్ బెయిలీ (28 బంతుల్లో 20 నాటౌట్‌బి 2014లో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో) కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో మూడో టీ20 ఆడుతున్న నిఖిల్ చౌదరి ఇప్పటివరకు లిస్ట్?ధఏ టీ20 క్రికెట్‌లో 1200 పరుగులు చేయడంతో పాటు తన లెగ్‌బ్రేక్ బౌలింగ్‌తో 32 వికెట్లు పడగొట్టాడు. తాజా అర్ధసెంచరీతో నిఖిల్ చౌదరి ఆసీస్ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే పనిలో పడ్డాడు.

నిఖిల్ చౌదరి ఢిల్లీలో జన్మించాడు. 2017?ధ2019 మధ్య కాలంలో పంజాబ్ జట్టు తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (ు20)ఐ విజయ్ హజారే ట్రోఫీ (లిస??ట్టధూా) లలో ఆడాడు. ప్రస్తుత భారత స్టార్ క్రికెటర్లు శుభ్మన్ గిల్ఐ అభిషేక్ శర్మలతో కలిసి నిఖిల్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. అలాగే ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ ట్రయల్స్‌లో కూడా పాల్గొన్నాడు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505.
Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.